పోలీస్ స్టేషన్ ఎస్పీ తనిఖీ

డోర్నకల్, అక్టోబర్ 19 : డోర్నకల్ పోలీసుస్టేషన్‌ను గురువారం ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల కోడ్‌లో భాగంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసు అధికారులు విధులను స్టేషన్ సంబంధిత ఫైల్స్ రికార్డులను పరిశీలించారు. పట్టణాలు, గ్రామాల్లో ఎన్నికల కోడ్ దృష్ట్యా జరిగే నగదు సరఫరాపై పకడ్బందీగా నిఘా ఉంచి, పట్టుబడిన నగదు సీజ్ చేయాలని సూచించారు. చెక్ పోస్టులు వద్ద విస్తృత తనిఖీ చేపట్టాలన్నారు. పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఉపేందర్ రావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రెడ్యానాయక్ వాహనం తనిఖీ

వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసు సిబ్బంది

డోర్నకల్, అక్టోబర్ 19 : ఎన్నికల కోడ్ దృష్ట్యా ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ వాహనాన్ని డోర్నకల్ ఎస్సీబీసీ కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్ పోస్టు వద్ద గురువారం పోలీసులు తనిఖీ చేపట్టారు. పోలీసు సిబ్బంది వాహనాన్ని తనిఖీ చేశారు. ఏఎస్సై నాగేశ్వరరావు, సిబ్బంది శివ పాల్గొన్నారు.

నడవలేనివారి కోసం పోస్టల్ బ్యాలెట్లు

మాట్లాడుతున్న ఎన్నికల సెక్టోరియల్ అధికారి రాజేందర్

నర్సింహులపేట, అక్టోబర్ 19 : ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు నడవలేని వారి కోసం పోస్టల్ బ్యాలెట్లు అందించనున్నట్లు మండల ఎన్నికల సెక్టోరియల్ అధికారి రాజేందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బూత్ లేవల్ అధికారుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 214 మంది పోలింగ్ కేంద్రాలకు నడవలేనివారిని గుర్తించినట్లు తెలిపారు. పోలింగ్ ముందు రోజు జిల్లా ఎన్నికల అధికారి అదేశాల మేరకు ఎన్నికల సిబ్బంది వచ్చి పోస్టల్ బ్యాలెటుపై ఓటు వేయించుకుని వెళ్లనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ వివేక్, ఎంపీడీవో భారతి, ఎన్నికల సెక్టోరియల్ అధికారులు రాజ్‌కుమార్, వంశీ, హన్మంతు, రాజేశ్, ఆర్ఐ సైదులు, బీఎల్‌వోలు ఉన్నారు.

గోసంరక్షణతో ఎంతో మేలు

పెద్దవంగర, అక్టోబర్ 19 : గోసంరక్షణతో ప్రజలకు ఎంతో మేలని తెలంగాణ గోసంరక్షణ గోశాల ఫెడరేషన్ మహేశ్ అగర్వాల్ అన్నారు. గురువారం మండలంలోని పోచంపల్లి గ్రామంలో 10 మంది రైతులకు లేగ దూడలతో స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేసి, మాట్లాడారు. గోసంరక్షణతో రైతులకు ఎంతో మేలు చేకురుతుందన్నారు. గో సంపదను కబేళాలకు తరలించకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గోసంరక్షణ కోసం 1962 అంబులెన్స్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గోసంపదతో వచ్చే సేంద్రియ పదార్థాలతో భూసారాన్ని పెంచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదలక్ష్మీమనోహర్‌గౌడ్, తెగోపా సంరక్షణ ప్రతినిధులు కిరణ్, తదితరులు ఉన్నారు.

రైతులకు పశువులను అందజేస్తున్న మహేశ్ అగర్వాల్

ప్రశాంత వాతావరణంలో పండుగలు నిర్వహించాలి

డీఎస్పీ వెంకటేశ్వరబాబు

సమావేశంలో సూచనలిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరబాబు

తొర్రూరు, అక్టోబర్ 19 : ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ, దసరా పండుగతో పాటు ఎన్నికలయ్యేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వరబాబు సూచించారు. మండలంలోని గుర్తూరు గ్రామంలో గురువారం సీఐ వై సత్యనారాయణ, ఎస్సై జగదీశ్‌తో కలిసి గ్రామ ప్రజలతో నిర్వహించిన ఎన్నికల అవగాహన సమావేశంలో మాట్లాడారు. అన్ని పార్టీల వారు సమన్వయంతో వ్యవహరించాలని, ఎక్కడ కూడా ఎదుటి పార్టీల వారిని రెచ్చగొట్టేలా సోషల్ మీడియా వేదికగా పోస్టింగ్‌లు పెట్టినా, అనవసర వ్యాఖలు చేసినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల కమిషన్ విధించిన నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టినా, నిల్వలు చేసినా, ప్రశాంత వాతావరణాన్ని చెడగొట్టేలా గొడవలకు దిగినా ఎవరిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. బతుకమ్మ, దసరా పండులను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.

గున్నెపల్లిలో కళాజాత

కళాజాతలో మాట్లాడుతున్న ఎస్సై రమేశ్‌బాబు

దంతాలపల్లి, అక్టోబర్ 19 : మండలంలోని గున్నెపల్లి గ్రామంలో మూఢ నమ్మకాలపై కళాజాతా నిర్వహించారు. దంతాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి కళా బృందం వారితో మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, గుడుంబా, గుట్కా, గంజాయి, అసాంఘిక కార్యకలాపాలు, దురలవాట్లతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రమేశ్‌బాబు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు బానిస కావొద్దని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కళాజాత బృందం సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సీఆర్‌ఈసీ ఎన్నికల నిర్వహణ..

ఎన్నికల ఓటింగ్‌లో పాల్గొన్న మజ్దూర్ యూనియన్ నాయకులు

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 19 : సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ (ఎస్‌సీఆర్‌ఈసీ) సికింద్రాబాద్ జూన్ ఎన్నికలను గురువారం రైల్వే స్టేషన్ నందు పోలింగ్ ఆఫీసర్ రాయప్ప, స్టేషన్ సూపరిండెంట్ కనకరాజు ఎన్నికలను నిర్వహించారు. జోన్ పరిధిలోని 12వ కాన్సిటెన్స్‌కి గాను 25 మంది అభ్యర్థులు పోటీలో పాల్గొన్నారని తెలిపారు. మజ్దూర్ యూనియన్ నుంచి 12 మంది, ఎంప్లాయీస్ యూనియన్ నుంచి 12 మంది, ఎస్సీ, ఎస్టీ యూనియన్ నుంచి 1 పాల్గొన్నారని ఈ నెల 25, 27న ఎన్నికల ఫలితాలను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

మెపా డివిజన్ అధ్యక్షుడిగా మహేశ్

మహేశ్

కేసముద్రం, అక్టోబర్ 19 : ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మహబూబాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా అర్పనపల్లి గ్రామానికి చెందిన సింగని మహేశ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కేవీ రమణ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస్, పీ దేవేందర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

గీత కార్మికులు ఐక్యంగా ఉండాలి..

కేసముద్రం, అక్టోబర్ 19 : గీత కార్మికులు ఐక్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలని గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు అన్నారు. గీత కార్మిక సంఘం 66వ వార్షికోత్సవం సందర్భంగా ఆ సంఘం జండాను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియాను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతనూరి వెంకన్న, గీత కార్మికులు ఓరుగంటి వెంకన్న, చిర్రగాని సాయిలు, వేముల మల్లేశం, బీ యాలాద్రి, బీ నాగయ్య, భిక్షం, నారాయణ, శ్రీనివాస్, మల్లేశం, యాదగిరి, కృష్ణమూర్తి, వెంకన్న ఉన్నారు.

తట్టుపల్లిలో వైద్య శిబిరం

కురవి, అక్టోబర్ 19 : మండలంలోని తట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి పరీక్షలు నిర్వహించగా, 53 మంది జ్వరం, దగ్గు, జలుబు తదితర వ్యాధులతో బాధపడుతున్నట్లు పల్లె దవాఖాన వైద్యాధికారి షఫీ తెలిపారు. జ్వరం అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేసి, మందులు అందజేశారు. ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మండల కేంద్రంలో చోరీ..

కేసముద్రం, అక్టోబర్ 19 : మండల కేంద్రంలో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు సీఐ రమేశ్ గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని కిష్టాపురానికి చెందిన హనుమయ్య కుటుంబ సభ్యులు మూడు రోజుల కితం వరంగల్ వెళ్లారు. కాగా, గురువారం ఉదయం పని మనిషి వచ్చి ఇంటి ముందు శుభ్రం చేస్తున్న క్రమంలో ఇంటి తలుపులు పగులగొట్టి ఉండడాన్ని చూసి హనుమయ్యకు సమాచారం ఇచ్చింది. ఆయన ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే హనుమయ్య ఇంటికి ఎస్సై తిరుపతి, సిబ్బందితో కలిసి చేరుకున్నట్లు సీఐ తెలిపారు. క్లూస్ టీంతో వివరాలు సేకరించినట్లు, బాధితుడి ఫిర్యాదు మేరకు.. 50 వేల నగదు, 35 తులాల వెంటి దొండలు అపహరించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దంతాలపల్లి, అక్టోబర్ 19 : మండలంలోని పెద్ద ముప్పారం గ్రామంలో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన ధర్మారపు చిన్న రాములు అనారోగ్యంతో మృతి చెందగా, గురువారం జడ్పీవైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ వొలాద్రి మాల్లరెడ్డి రాములు మృతదేహంపై పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు డీ వేణు, నాయకులు నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కే మధుకర్‌రెడ్డి, రాంనర్సయ్య, మోహన్, నాగయ్య పాల్గొన్నారు.

గీత కార్మిక సంఘం వార్షికోత్సవం

దంతాలపల్లి: గీత కార్మిక సంఘం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. గీత కార్మిక సంఘం 66వ వార్షికోత్సవం సందర్భంగా మండలంలోని కుమ్మరికుంట్ల, దాట్ల, దంతాలపల్లి, బీరిశెట్టిగూడెం, ఆగపేట, దొనకొండ గ్రామాలతో పాటు గ్రామాల్లో సంఘం జెండాను ఆ సంఘం అధ్యక్షుడు ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం సహకరించాలన్నారు. నాయకులు కారుపోతులు రాములు, గందసిరి రాములు, కే లింగయ్య, తండా రాములు, వెంకన్న, సుధాకర్, వెంకన్న, మల్లేశం, మల్సూర్, అంత్తయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.